

వివరాలు మెయిన్‌లో

పారదర్శకంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 12 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డు

**స్వతంత్ర భారతదేశంలో అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**





**ప్రజాపక్షం/యాదాద్రి :** ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డ్ అని, స్వతంత్ర భారతదేశంలో అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలుపై యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సాగు అయిన మూడు పంటలలోనూ రికార్డు స్థాయిలో ఉత్పత్తి ఆయిందన్నారు. ఈ వానాకాలంలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. భారతదేశ చరిత్రలోనే ఈ దిగుబడి సంచలనం సృష్టిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కల సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ అనుకూల విధానాల తోటే రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి వచ్చిందన్నారు. ధాన్యాం కొనుగోలుకు రంగం సిద్ధం చెయ్యాలన్నారు. 66.80 లక్షల ఎకరాలలో 148.03 లక్షల ఎకరాల దిగుబడి, దిగుబడి అయిన మొత్తంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాట్లు చెయ్యాలన్నారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఐ కే పి ద్వారా 3517,పి.ఏ.సి.ఎస్ ద్వారా 4259,ఇతర ప్రాంతాలలో 566 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇప్పటికే 1205 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయన్నారు. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1205 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాల్లన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఈ నెల 16 న ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల లో అనుసరించల్సిన విధి విధానాలను క్షేత్ర స్థాయిలో అధికారులకు పంపించాము అన్నారు. వానాకాలం కొనుగోళ్ల ప్రక్రియను ఈ నెల మొదటి తేదీ నుండి ప్రారంభించాం అన్నారు. వానాకాలం కొనుగోళ్ల ప్రక్రియ జనవరి నెల రెండో వారం నాటికి పూర్తి అవుతాయన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి, మందుల శ్యామ్యేల్, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇఎన్.సి అంజద్ హుస్సేన్,కలెక్టర్ మంత్రిప్రగడ హనుమంతరావు పాల్గొన్నారు.


వివరాలు మెయిన్‌లో

## యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు నూతన భవనానికి శంకుస్థాపన

## అధిక వడ్డీ ఆశ చూపి రూ.50 కోట్లు వసూలు చేసిన

# బాలాజీ నాయక్ అరెస్టు

**బ్యాంకుల కంటే పది రెట్లు వడ్డీ ఎక్కువ ఇవ్వడంతో ఆకర్షితులైన జనాలు..**

**వసూలు చేసిన డబ్బుతో విలాసవంతమైన జల్సాలు**

**అధిక వడ్డీ వ్యాపారస్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్**



**ప్రజాపక్షం/నల్లగొండ :** అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు 50 కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి ఏజెంట్ల ద్వారా వసూలు చేసి మోసం చేసిన నిందితున్ని ఆరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు 50 కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి ఏజెంట్ల ద్వారా వసూలు చేసి మోసం చేసిన నిందితున్ని జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. పీఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామం పలుగు తండా కు చెందిన రామవత్ బాలాజీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని డబ్బులు 2 రూపాయల వడ్డీకి దొరకగపొగ 6 రూపాయల వడ్డీ ఇస్తానని ఆశ చూపి నమ్మించి అదే గ్రామానికి చెందిన వారి నుంచి 10 లక్షలు ఒకరి వద్ద, 5 లక్షలు మరొకరి వద్ద తీసుకొని వడ్డీ చెల్లిస్తూ నమ్మించడానికి తెలిపారు. నెలకు 10 రూపాయల వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి సుమారు 50 కోట్లు డబ్బులు వసూలు చేసి వడ్డీ మాత్రమే ఇచ్చి బాదితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుకల వడ్డీ ఇచ్చినట్లు వ్రాసి పాత ప్రామిసరీ నోటు తీసుకొని కొత్త ప్రామిసరీ నోటు అదే అసలు అమౌంట్ కి వ్రాసి ఇచ్చేవాడు.ఇలా వచ్చిన కోట్ల డబ్బులతో వైన్స్ పాప్ పర్మిషన్ ల కోసం సుమారు 2.3 కోట్లు, స్టాక్ మార్కెట్ లలో పెట్టుబడులు పెట్టి నష్ట పోయినాడని తెలిపారు.బ్యాంక్ లో వచ్చే వడ్డీ కంటే పది రేట్లు ఎక్కువ వడ్డీ ఇవ్వడం తో జనాలు ఆకర్షితులై బాలాజీ నాయక్ కి అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చారని అన్నారు.గత కొన్ని నెలలుగా బాదితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేక పోయే సరికి బాదితులు బాలాజీ నాయక్ పై వత్తిడి చేయడం ప్రారంబించారని ఇన్ని డబ్బులు ఇవ్వలేక బాలాజీ నాయక్ బాదితుల నుండి తప్పిచ్చుకొని పారిపోయాడని తెలిపారు. గుడిపల్లి పిఎస్‌లో ఇతని పైన కేసు నమోదు చేయడంతో నల్లగొండలో అరెస్టు చేయడం జరిగిందని ఈ కేసు ను అడిషనల్ ఎస్‌పి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు తో విచారణ జరుగుతుందని తెలిపారు.అతని వద్ద నుండి సుమారు రూ. 80 లక్షల విలువగల పర్చునార్, స్కార్పియో కారు, విలువైన ఆస్తికి సంబందించిన పత్రాలు మిర్యాలగూడ, హైయత్ నగర్, నేరేడుచర్ల, పలుగు తండా లో ఇల్లు, దామరచర్ల, వడ్డీ పట్ల లో వ్యవసాయ భూమి, బాధితులకు రాసి ఇచ్చిన ప్రామిసరీ నోట్లను 5.5 లక్షల ఇలువగల ఏడు సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు. బాధితులు ఎవరూ వత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని, మద్యవర్తులను నమ్మి మోసపోవద్దని బాధితులు నేరుగా వారి వద్ద ఉన్న పత్రాలతో గుడిపల్లి పోలీస్ వారిని సంప్రదించి కేసులు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఇట్టమల్ల ఏసోబు జీవితం ఆదర్శణీయం

**ప్రజాపక్షం/చివ్వెంల :** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, చివ్వెంల మండల ప్రజాపరిషత్ మాజీ అధ్యక్షులు ఇట్టమల్ల ఏసోబు అకాల మరణం బాధాకరమని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటి అధ్యక్షులు, న్యాయవాది తల్లమల్ల హసేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఏసోబు గృహానికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఏడిండ్ల అశోక్, విశ్రాంత తహశీల్దార్ పెరుమాళ్ళ రాజారావులు ఉన్నారు.

## నియోజకవర్గ వాలీబాల్ జట్టు ఎంపిక



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ పరిధి కోమరబండ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం కోదాడ నియోజవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అండర్ 17 బాలుర ప్రథమ స్ధానం చిలుకూరు మండల జట్టు, ద్వితీయ స్ధానం కోదాడ రూరల్ జట్టు దక్కించుకున్నాయి. అండర్ 14 బాలుర పోటీలో ప్రథమ స్దానం కోదాడ రూరల్ జట్టు, ద్వితీయ స్ధానం చిలుకూరు మండల జట్టులు సాధించాయి. అండర్ 17 బాలికల జట్టు ప్రథమ స్ధానం ప్రథమ స్థానం కోదాడ అర్బన్ జట్టు, ద్వితీయ స్ధానం కోదాడ రూరల్ జట్టులు సాధించాయి. అండర్ 14 బాలికల పోటీలో ప్రథమ స్ధానం అనంతగిరి మండల జట్టు, ద్వితీయ స్ధానం కోదాడ అర్బన్ జట్టు విజయం సాధించిన్నట్లు సెక్రటరీ జి.ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన క్రీడా కారులు ఈనెల 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించు జిల్లా పోటీలో పాల్గొంటాయని తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన రేషన్ డీలర్ డోకూరి పద్మ జంగయ్య కూతురు వివాహం మండలంలోని రంగాపురం సూర్య ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు సూర్వీ వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు బేతాళ శ్రీనివాస్, సుర్వి గోవింద్, దశరథ, ఆంజనేయులు, శివకుమార్, బాలరాజు పాల్గొన్నారు.

# బిసిల ఆత్మగౌరవంతో కోర్టులు ఆడుకోవద్దు




**ప్రజాపక్షం/మోటకొండూరు :** బిసిల ఆత్మగౌరవంతో కోర్టులు ఆటలాడుకోవద్దని బిసిల మనోబావాలు దెబ్బ తీయడం సరైన పద్ధతి కాదని మోటకొండూరు మండల బిసి హక్కుల సాదన సమితి అధ్యక్షులు ఆలేటి బాల రాజు అన్నారు. ఆయన శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని శేషయ్య నగర్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను తాత్కాలికంగా హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని, రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీలు ఆత్మగౌరవం రాజకీయ రిజర్వేషన్లు వాటా కోసం ఐక్యంగా పోరాటం చేయాలని, హైకోర్టు స్టే విధించడంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బీసీలు ఉద్యమానికి ఒక రూపం వచ్చే సమయం ఆసన్నమైందని బీసీ రిజర్వేషన్ పెంచిన ప్రతిసారి రిజర్వేషన్లను వ్యతిరేక శక్తులు కోర్టు ద్వారా అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మోటకొండూర్ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, బీసీ హక్కుల సాధన సమితి మోటకొండూర్ మండల కమిటీ నాయకులు జివిలికపల్లి పాండు, తండ రాములు, ఎండి గుంశీ, మామిడాల కనకయ్య, ఎత్తరి యాదగిరి, మైసయ్య, సీసా ఇస్తారి, చెరుకు అనిల్ పాల్గొన్నారు.

# బిజెపిపై ఆలేరు ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు సరికాదు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో హై కోర్టు ఇచ్చిన స్టే పై బీజేపీ పార్టీపైనా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనవసరపు రాద్ధాంతం చేస్తూ, లేనిపోని నిందలు వేయడం, బీజేపిపై అసత్య ఆరోపణలు చేయడం పద్ధతి కాదని బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరెష్ అన్నారు. శనివారం పట్టణ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మందోజి నరేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల మీద హై కోర్ట్ స్టే ఇస్తే బిజెపి మీద అనవసరంగా నిందలు వేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కౌంటర్ ఇవ్వడం జరిగిందని, మీకు దమ్ముంటే అట్టి కౌంటర్‌కు వివరణ ఇవ్వండని అన్నారు. వివరణ ఇవ్వలేక రాత్రి సమయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కార్యకర్తలు మాకు సమాధానం చెప్పే దమ్ము లేక కర్రే ప్రవీణ్ స్థాయి గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆవుల సత్యనారాయణ, పలుగుల సురేష్ సీనియర్ నాయకులు సుడుగు రాజిరెడ్డి, బుచ్చిబాబు, సుధగాని శివ, శ్రీశైలం, ఆకులదేవేందర్, వంశీ, సాయి, విజయ్, అజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఎస్‌సిలకు ఇవ్వాలి




**ప్రజాపక్షం/ హాలియా:** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎస్‌సిలకు కేటాయించాలని పిసిసి సభ్యుడు కొండేటి మల్లయ్య ఎఐసిసి సెక్రటరీ మహంతికి వినతి పత్రం అందజేశారు. ఏఐసిసి సెక్రెటరీ మహంతి శనివారం జిల్లా కేంద్రమైన నల్లగొండకు వచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సంబంధించి అభ్యర్ధి ఎంపికపై జరుగుతున్న కసరత్తులో భాగంగా ఆయన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎస్‌సి కేటగిరిలో ప్రముఖ నాయకుడుగా జిల్లాలో గుర్తింపు పొందారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిలో పార్టీ బాధ్యతలు, ప్రజాప్రతినిధిగా పలు పదవులు చేపట్టిన కొండేటి మల్లయ్య తనకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టేందుకు అవకాశం కల్పించాలని మహంతికి వినతిపత్రం అందజేశారు. ఎస్‌సి సామాజిక వర్గంలో జిల్లాలో ప్రముఖుడిగా పేరున కొండేటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తూ పార్టీ అభ్యున్నతికి కృషి చేశారు. ఈ క్రమంలోనే తనకు ఒకసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా మహంతిని కోరారు. ఆయన వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఉన్నారు.

# పల్లెల్లో వెలుగులు నింపుతున్న స్వచ్ఛంద సంస్థలు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ తరపున మారుమూల ప్రాంతాలలో స్ట్రీట్ లైట్లు వాటర్ ఫిల్టర్లు పిల్లలకు ఆట వస్తువులు పాఠశాలలలో వాష్ రూమ్ ల నిర్మాణం చేపడుతున్నట్లు స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ కోశాధికారి సాత్విక తెలిపారు.ఆమె శనివారం స్ట్రీట్ కాస్ సంస్థ ఫ్రాన్సిస్ ప్రెసిడెంట్ స్థుతితో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తో కలిసి మోటకొండూరు మండలంలోని తేర్యాలలో 63 స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తేర్యాలలో త్వరలో గ్రామపంచాయతీకి ఒక కంప్యూటర్, ప్రింటర్‌లతో పాటు గ్రామస్తుల కోరిక మేరకు సిసి కెమరాలు బహుకరిస్తామని హామీ ఇచ్చారు. స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ 16 సంవత్సరాలుగా రాష్ట్రంలో వివిద గ్రామాలలో ఐదు కోట్ల 50 లక్షల నిధులతో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ సభ్యులు యశ్వంతి, యశ్విత, విధి, రియా, అదితి, లక్ష్మి స్వాత్విక, రూప, హీమా, భూమి, హర్ష, పంచాయతీ కార్యదర్శి ఉమేష్ గ్రామస్తులు ఉస్మాన్, బండారు సోమయ్య, బాలగాని రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది రామచందర్, మల్లేష్, కిష్టయ్య, రాద తదితరులు పాల్గొన్నారు.





## నైతిక విలువల విద్యను అందించిన ఘనత సి.సి.ఆర్‌దే

**ప్రజాపక్షం/కోదాడ:** నైతిక విలువలతో కూడిన విద్యను అందించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కోదాడ పట్టణంలోని సెంట్‌జోసెఫ్ సి.సి.ఆర్. విద్యాలయానికి దక్కుతుందని మండల విద్యాధికారి ఎం.డి సలీంషరీఫ్, బిషప్ దమన్‌కుమార్, మాజీ ఎంపీపీ చింతాకవితారెడ్డిలు అన్నారు. శనివారం కోదాడ పట్టణ విజయవాడ రోడ్డులోని ఆవిద్యాసంస్థ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యాసంస్థ ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు, మారుతున్న విద్యాప్రమాణాలకు అనుగుణంగా విద్యాభోధనచేస్తు పట్టణ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కందుల కోటేశ్వరావు, సుపీరియర్ జనరల్ జపమాల వట్టే, ప్రోవిన్షియల్ సుపీరియర్ ఉడుముల శేరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** నిరంతరం కల్లు గీత కార్మికుల హక్కులు వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభలు ఈ నెల 28న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్‌లో జరుగుతున్నవని మహాసభలు జయప్రదానికి జిల్లాలోని కల్లుగీత కార్మికులు పాల్గొనాలని కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు కోరారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లోని సొసైటీ అధ్యక్షులు సాదరంగా ఆహ్వానం పలికి మహాసభల జయప్రదానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవ అధ్యక్షుడు పంజాల నరసయ్య, మండల అధ్యక్షుడు గడ్డం దశరథ, మండల కార్యదర్శి గుండెగాని ఐలయ్య, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు ముద్దసాని పెద్ద శంకరయ్య గౌడ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికారం సంస్థ ఆదేశానుసారం శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కునగళ్ల మల్లేషం, ఎండి. మౌలానాలు మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్య వివాహాలు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ యాక్ట్, పోక్సో చట్టాలపై అవగాహక కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో ఎస్‌బి ఏఎస్ఐ ఆత్మహత్య



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అనారోగ్య సమస్యలతో ఓ ఎస్‌బి ఏఎస్ఐ శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూర్(ఎస్) మండలం బొప్పారం గ్రామానికి చెందిన గోపగాని సత్యనారాయణ గౌడ్ (54) నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐగా పని చేస్తున్నాడు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న వివి ఎన్‌క్లేవ్‌లో స్థిర నివాసం ఏర్పర్చుకొని జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. గతములో ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తరచూ అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు. ఈయన బిఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్‌కు స్వయాన సోదరుడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# బాధిత కుటుంబాలకు బిక్షమయ్యగౌడ్ పరామర్శ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన పంగ జయమ్మ, మరిపడిగ గ్రామానికి చెందిన వడ్లకొండ సోమక్క, వస్తాకొండూరు గ్రామానికి చెందిన వంగల శాంతమ్మ, పెద్దపడిశాల గ్రామానికి చెందిన సోమయ్య లు ఇటీవల మరణించడంతో శనివారం వారి కుటుంబాలను ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, రవీందర్, సుధాకర్, శ్రీనివాస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాను మరణిస్తూ 8 మంది జీవితాల్లో వెలుగులు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని చాడలో గంధమల్ల లక్ష్మి రాములు దంపతుల చిన్న కుమారుడు గందమల్ల సైదులు (27) అక్టోబర్ 2న దసర పండుగ రోజు చాడ గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించిగా చికిత్స పొందుతుండగా డాక్టర్‌లు బ్రెయిన్ డెడ్ అయినట్లుగా నిర్ధారించారు. దీంతో వారి తల్లిదండ్రులకు వైద్య బృందం జీవన్ ధన్ పై అవగహన కల్పించారు. వారి కుటుంబ సభ్యులు తమ కొడుకు మరణించినా కూడా మరో కొన్ని జీవితాలకు వెలుగు నింపుతున్నాడని తమ కొడుకు అవయవాలు దానం చేయడానికి అంగీకరించారు. దీంతో సైదులు మరణిస్తూ కూడా మరో 8 మంది జీవితాల్లో వెలుగు నింపుతున్నారు. సైదులు మరణంతో చాడ గ్రామంలో విషాదాచాయలు అలుముకున్నాయి.

# చిత్తశుద్ధితో పని చేయాలి: టిజెఎస్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బీసీ రిజర్వేషన్ల బిల్లుకు శాసన సభలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చా యంటేనే ఆ బిల్లులకు రాష్ట్రములోని ప్రజలందరి మద్దతు ఉన్నట్లని ప్రజల అభిప్రాయాన్ని ఆమోదించే బాధ్యత గవర్నర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ అన్నారు.శనివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడానికి కేంద్ర ప్రభుత్వం బిజెపి బాధ్యత వహించాలని అన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన జీవో 9కి మద్దతుగా తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫసర్ కోదండరాం హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేసినారు, బీసీలకు రిజర్వేషన్లు కావాలనే చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్,బిజెపి హైకోర్టు కేసులో ఎందుకు ఇంప్లిడు కాలేదని అన్నారు.బీసీల రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు తోట నర సింహాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కిరణ్ , జగన్నాథం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ముస్లింల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని నల్లగొండ మిలాద్ కమిటీ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి కి మిలాద్ కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పై అన్చిత వ్యాఖ్యలు చేసి న రాజాసింగ్‌పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకసార్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి జైలు జీవితం గడిపిన మార్పు రాలేదని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈసారి కూడా కఠిన చర్యలు తీసుకోవకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ అడ్వకేట్ మసీ ఉద్దీన్, సెక్రటరీ ఆబిద్, కాజా హౌస్ మోహియోద్దీన్, ఫసియుద్దీన్, జమాల్ ఖాద్రి, అహ్మద్ ఇమ్రాన్ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సోములు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన గొరిగె సోములు, రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా కక్కిరేణి గ్రామానికి చెందిన కోట సంధ్యారాణి ఎన్నికయ్యారు. గత రెండు రోజులుగా హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఆ మహాసభలో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి రామన్నపేట మండలానికి చెందిన సోములు, సంధ్యారాణి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన కార్మిక సంఘం ప్రతినిధులకు, సీఐటీయూ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గొరిగె సోములు, కోట సంధ్యారాణి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సీఐటీయూ చేసే పోరాటాల్లో ముందుంటామని అన్నారు. కార్మికుల పెండింగ్ క్లైమ్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసే సంక్షేమ బోర్డుకు కేటాయించిన నిధులను కార్మికులకు సక్రమంగా కేటాయించాలని అన్నారు.

# కల్లుగీత సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఎస్‌యం రెడ్డి గార్డెన్స్‌లో ఈనెల 28న జరిగే తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం 4వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం దత్తాయపల్లి గ్రామంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మారగోని శ్రీరాంమూర్తి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కొండం బాలయ్య గౌడ్, మండల నాయకులు ఎరుకల స్వామి గౌడ్, కరె రాజ్ కుమార్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



# పట్టాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** దళితులు సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం పట్టాలను అందజేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామ దళితుల భూములను పరిశీలించి ఆయన మాట్లాడారు. అడివెంల గ్రామ శివారులో గల 335, 336, 338 ప్రభుత్వ భూములను గత 50 సంవత్సరాల నుండి దళితులు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇట్టి భూములకు ఎవరికి పట్టాలు ఇవ్వలేదని ఇందులో కొంతమంది రాజకీయ నాయకులు దళిత రైతులను నమ్మించి పట్టాలు చేయిస్తామని చెప్పి వారి నుండి డబ్బులు తీసుకొని వారి భూములను కూడా వారికి చెందకుండా భూములను బలవంతంగా జెసిబి డోజర్లతో బాగు చేసుకున్నారని అన్నారు. అడ్డుపోయిన వారిని బూతులు తిడుతూ వారిని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దళితుల భూమిని కబ్జా చేసిన వారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడి కబ్జాలో ఉన్న దళితులకు పట్టాలు ఇవ్వాలని లేనిపక్షంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.



# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**ప్రజాపక్షం/డిండి;** నయవంచక కాంగ్రెస్ పాలనను ప్రజల్లో ఎండగట్టాలని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిందని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో కడారి దేవయ్య, మాజీ సర్పంచ్‌లు పర్వతాలు, పేట వెంకటయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్‌రావు, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, యాదగిరిరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప అనుగ్రహం పొందాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రతి ఒక్కరు అయ్యప్పస్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని అయ్యప్పస్వామి సేవా సదన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యుల సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సుభాష్‌గౌడ్, చంద్రమౌళి, కృష్ణ, రాములు, సత్యనారాయణ, సతీష్, జయలక్ష్మి , జానీ బాబా, వాజిద్, బాలు, లక్ష్మ ణ్, గణేష్, రాజు, మణి పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**ప్రజాపక్షం/రాజపేట్ :** రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన తమ తోటి స్నేహితుడు ఆముదాల రమేష్ కుటుంబానికి అండగా తన పూర్వ విద్యార్థి స్నేహితులు అండగా నిలిచారు. రాజపేట మండలం బేగంపేటగ్రామంలోని ఉన్నత పాఠశాలలో 1993/94 విద్యా సంవత్సరానికి చెందిన పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆముదాల రమేష్ కుటుంబానికి రూ.59,600, నగదు, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు రమేష్ స్నేహితులను అభినందించారు. స్నేహం కేవలం పాఠశాల వరకు మాత్రమే కాకుండా జీవితాంతం నిలిచే బంధమని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట సత్తయ్య, నీల సిద్దిరాజ్, నాగాయపల్లి శ్రీనివాస్, నాగారం బిక్షపతి, మూల మల్లేశం, కట్కే పరమేష్, గడిపే చంద్రయ్య, మడిశెట్టి వెంకటేశం, పొడిశెట్టి గోపాల్, నాగాయపల్లి నరసింహులు పాల్గొన్నారు.



# నగరంలో యజ్ఞంలా పారిశుద్ధ్య పనులు

-రోడ్లు, డ్రైన్లు పూడికతీత
-ప్రధాన రహదారుల మరమ్మతులు చేపట్టాలి
-పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన కలెక్టర్





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు ఈనెల 13 నుంచి 10 రోజుల పాటు యజ్ఞంలా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం నగరంలో శనివారం ఉదయం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి బైపాస్ రోడ్డు, సారధినగర్, ఎఫ్‌సిఐ గోడౌన్ రోడ్డులో కాలి నడకన తిరుగుతూ పర్యటించారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైన్లు, చెత్త , పిచ్చి మొక్కలు , మట్టి పేరుకుపోయిన రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. నగరంలో చేపట్టే ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్స్, జంక్షన్ నందు పేరుకుపోయిన మట్టిని శుభ్రపరిచే అధునీకమైన పవర్ స్వీపింగ్ యంత్రాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. నగర వ్యాప్తంగా పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టిని తొలగించాలన్నారు. కార్మికులు, జవాన్ వారీగా రోజుకు డివిజన్లలో ఏ ప్రాంతంలో ఎంత మేర రోడ్లు, కాలువలు శుభ్రం చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. మున్సిపల్ శాఖలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్దతో పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలన్నారు. అవసరమైన అదనపు కార్మికులు, జేసిబిలు, ట్రాక్టర్, స్వీపింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టి వెంటనే అక్కడి నుంచి తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలన్నారు. రోడ్ల మీద నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ఉన్న ఫుట్‌పాత్‌లు, కూడళ్లు, డివైడర్లను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రధాన రహదారిపై ఎక్కడ గుంతలు లేకుండా అధునీక టెక్నాలజీని ఉపయోగించి నిర్దిష్టమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, గ్రీనరీ అధికారి రాధిక, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, జవాన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష పదవులకు దరఖాస్తుల స్వీకరణ

-బ్లాకుల వారీగా సమావేశాలు
-కాంగ్రెస్ పరిశీలకులు మహేంద్రన్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి, నగర కమిటీ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ శ్రేణుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా పరిశీలకులు మహేంద్రన్ తెలిపారు. నియోజక వర్గ పరిధిలో బ్లాకుల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశాల మేరకు టిపిసిసి సూచనలకనుగుణంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కమిటీ అధ్యక్షుల ఎంపికకు సంబంధించి కాంగ్రెస్ శ్రేణుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. నియోజక వర్గాల పరిధిలోని బ్లాకుల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అట్టి సమావేశాల్లో అబ్జర్వర్‌కు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షునికి దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. దరఖాస్తులకు సంబంధించిన ఫార్మెట్‌ను బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అందించడం జరిగిందని వాట్సాప్ గ్రూపుల్లో కూడా పంపించడం జరిగిందన్నారు. ఈనెల 12న ఖమ్మం నగరంలో పర్యటించనున్నట్లు అబ్జర్వర్ తెలిపారు. 13న ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రఘునాథపాలెం మండలంలో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జిల్లా, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు మహేంద్రన్ తెలిపారు. 14న పాలేరు నియోజక వర్గం ఏ, బి బ్లాకుల్లో, 15న సత్తుపల్లి నియోజక వర్గం ఏ, బి బ్లాకుల్లో, 17న మధిర నియోజక వర్గం ఏ,బి బ్లాకుల్లో మహేంద్రన్ పర్యటించనున్నారు. ఈనెల 18న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్స్, మేధావులు, న్యాయవాదులు, ప్రముఖులతో సమావేశం నిర్వహించనున్నారు. 19న కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి, నగర అధ్యక్ష పదవికి సంబంధించి దరఖాస్తుదారులతో సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్, పిసిసి కో ఆర్డినేటర్స్ డాక్టర్ పి. శ్రవణ్‌కుమార్ రెడ్డి, రవళిరెడ్డి, రాజీవ్‌రెడ్డి, చక్కిలం రాజేశ్వరరావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్‌చౌదరి, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.

# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం





ప్రజాపక్షం/వైరాః కృషి విజ్ఞాన కేంద్రం వైరాలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసాద దృశ్య వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి పిఎండిడికెవై కార్యక్రమంలో 1100 వివిధ రంగాల్లో సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య మాట్లాడుతూ రైతులకి పిఎండిడికెవైం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని వ్యవసాయ శాఖలో గల వివిధ సంక్షేమ పథకాల గురించిరైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుచరితాదేవి, పిఎండిడికెవై కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రసంగం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని రైతులకు వివరించారు. మధిర డివిజన్ ఏడిఏశ్రీ విజయ్ చంద్ర మట్లాడుతూ ప్రస్తుతం వివిధ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వైరా డివిజన్ ఏడిఏ కరుణశ్రీ మాట్లాడుతూ యాసంగిలో వేసుకోవాల్సిన వివిధ పంటల గురించి వివరించారు. డాక్టర్ టి.పావని కీటక శాస్త్రవేత్త ప్రస్తుతం వివిధ పంటల్లో ఆశించిన చీడ పీడలు, వాటి యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. డాక్టర్ వి.చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త ప్రస్తుతం మిరప పంటను ఆశించిన చీడపీడలు, పోషక లోపాలు వాటి నివారణ , యాసంగిలో సాగు చేయాల్సిన ఫిదా ఉద్యాన పంటల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోషన్ పరిధిలో కళ్యాణలక్ష్మి పథకం క్రింద లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని 51, 58 డివిజన్లలో లబ్దిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులను మేయర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేదింట ఆడపిల్లల పెళ్లి భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే వారికి కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఖమ్మం నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, జివోలు తదితరులు పాల్గొన్నారు.

## సుర్దేపల్లి స్కూల్ అసిస్టెంట్ సస్పెండ్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రస్తుతం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న టి. లక్ష్మణ్‌రావును సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారిణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్‌రావు తన హెడ్ క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని బాణసంచా దుకాణానికి వెళ్లి మరి కొంతమందితో కలిసి దుకాణదారునితో ఘర్షణ పడడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించిడమే కాకుండా సిసి టివి కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో లక్ష్మణ్‌రావుపై క్రిమినల్ కేసు నమోదైనట్లు జిల్లా విద్యాధికారిణి తెలిపారు. తెలంగాణ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు తన చట్టబద్ధమైన విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, శాఖ ప్రతిష్టను భంగపరిచే చర్యల వల్ల లక్ష్మణ్‌రావును సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో జిల్లా విద్యాధికారిణి తెలిపారు.

## మహేందర్‌ను కలిసిన కట్ల రంగారావు



**ప్రజాపక్షం/వైరాః** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు కె.మహేందర్ ఖమ్మం వచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కలిసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి ముఖ్య అనుచరులు కట్ల రంగారావు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న నూతి సత్యనారాయణ



**ప్రజాపక్షం/వైరాః** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వైరాకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిసిసి జనరల్ సెక్రటరీ నూతి సత్యనరాయణ శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖమ్మంలో సంజీవరెడ్డి భవన్‌లో ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌కు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పమ్మి అశోక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వైరా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనసు-శరీర సమతుల్యతకు యోగానే మార్గం



**ప్రజాపక్షం/చింతకాని :** యోగా మనిషి జీవితాన్ని సమతుల్యం చేసే శాస్త్రం అని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతి రోజు యోగా సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు.విద్యార్థులో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగడంతో పాటు ఆధునిక జీవనశైలీలో ఒత్తిడి, ఆందోళనలు తగ్గించే ఉత్తమ మార్గం యోగ అన్నారు. ప్రతిరోజు కొద్ది నిమిషాలు యోగా అభ్యాసం తప్పనిసరి చేస్తే విద్యార్థుల మానసికశారీరక అభివృద్ధి సహజంగా జరుగుతుందన్నారు. యోగా గురువు ఆత్మకూరి నాగేశ్వరరావు విద్యార్థులకు సూర్య నమస్కారాలు, ప్రాణాయామ పత్తతులను నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు రేణుక, సురేష్, శ్రీనివాస్, ప్రశాంతి, పుల్లారావు, సుధాకర్, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐలో 40కుటుంబాలు చేరిక



**- పేదల సంక్షేమమే సిపిఐ ఎజెండా**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** లక్ష్మీ దేవిపల్లి మండలం ఉమ్మడి బంగారుచెలక గ్రామపంచాయితీ పరిధిలోని లక్ష్మీ పురం గ్రామాపంచాయితీ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 40 కుటుంబాలు వారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సమక్ష్యంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆర్లగండి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ పురం పంచాయితీ మాజీ సర్పంచ్ బాడిశ మోహన్ రావు, గ్రామపెద్దలు శంకర్, తాటి రాంబాబు, గోపాల్, సూర్యప్రకాశ్, నరేష్ తదితరులకు ఎర్రజెండా కప్పి పార్టీలోనికి పాషా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారు మూల ఏజెన్సీలో నివశిస్తున్న ఆదివాసీ కుటుంబాల వారికి సిపిఐ అండని, వారికి తరుపున అండగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం ఎర్ర జెండా కృషి చేస్తుందని చెప్పారు. సిపిఐ పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండదని, పేదలు ఏ మారుమూల నివశించిన వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎంఎల్ఏ కూనంనేని ఏజెన్సీ గ్రామాలపై దృష్టి సారించి అభివృద్ధి బాటలు వేస్తున్నారని చెప్పారు. గత నాయకులు మారుమూల పల్లెలను కనీసం పట్టించుకోలేదని, అందుకే ఏజెన్సీ ప్రజలు సిపిఐ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దీటి లక్ష్మీ పతి, మండల నాయకులు దార శ్రీనివాస రావు, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, పారిపర్తి రాజు, జోగా రాజబాబు, రామస్వామి, పుల్లయ్య, కార్తీక్, నవీన్, మోహన్, ముత్తయ్య, రాజు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కేయూ పెంచిన ఫీజులు ఉపసంహరించుకోవాలి



**ఫీజు భారం అమలు చేస్తే ఆందోళన తప్పదు**
**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సం. ఫీజు విద్యార్థులకు భారంగా మారిందని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ జిలాల్ కార్యదర్శి ఫహీమ్ దాదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేయూ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రథమ సం. చేరుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు పెంచడం సరికాదన్నారు. గతంలో రిజిష్ట్రేషన్ ఫీజు రూ.80 ఉండగా, ఉప్పుడు రూ.1200 చేశారని, రికగ్నేషన్ ఫీజు గతంలో రూ.400 ఉండగా, ఇప్పుడు దానిని రెట్టింపు చేశారని, ఐయుడిఎఫ్ ఫీజ్ గతంలో రూ.60ఉండగా, ఇప్పుడు రూ.300 చేశారని, ఎస్ డబ్ల్యూఎఫ్ ఫీజు గతంలో రూ.50 ఉండగా ఇప్పుడు రూ.200లకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష ఫీజును మాత్రమే యధాతథంగా ఉంచారని మండిపడ్డారు. ఈ ఫీజుల ధరలు పెంపుతో ఒక్కొక్క విద్యార్థికి ఏటా రూ.1910 అదనపు భారం పడుతుందని, ఇది పేద విద్యార్థుల పాలిట శాపంగా మారండంతో వారు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన ఫీజులను తగ్గించాలని, లేదంటే ఆందోళన బాట తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, చంద్రగిరి ప్రసాద్, రసూల్ పాషా, కొచ్చర్ల రాకేష్, ఎస్కే జావీద్, రణధీర్, కోయిడా రవి, బోడ చింటూ తదితరులున్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

**- రూ.1 కోటి విలువైన గంజాయి పట్టివేత**

**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను అశ్వారావుపేట, కొత్తగూడెం టాస్క్ ఫోర్సు పోలీసులు సుంయుక్తంగా పట్టుకున్నారు. వివరాల ప్రకారం, జంగారెడ్డి గూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపుకు అనుమానాస్పదంగా పారిపోతున్న షిఫ్ట్ డిజైర్ కారును ఆపి విచారించారు. కారులో సోదాలు చేయగా 222 కేజీలో గంజాయి లభ్యం కావడంతో హైదరాబాద్‌కు చెందిన ఉంగరాల సరీన్ కుమార్, బెల్లంపల్లికి చెందిన బజార్ ఖాన్ అదుపులోనికి తీసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన పంగి శ్రీను వద్ద రూ.4 లక్షలకు కొనుగోలు చేసి మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన ఇంతియాజ్‌కు ఎక్కువ మొత్తంలో అమ్మడానికి వెళుతున్నట్లు స్మగర్లు విచారణలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఈ గంజాయి పట్టుబడింది. ఇదిలా ఉండగా, ముద్దాయి నరీన్ కుమార్‌కు స్నేహితులైన హైదరాబాద్‌కు చెందిన ఫిరోజ్, సంతోష్‌లు పట్టుబడ్డ షిఫ్ట్ డిజైర్ గంజాయి వాహనానికి ఇన్నోవా కార్‌ను కూడా పైలట్ వాహనంగా పెట్టుకున్నారు. ఇద్దరు నింధితులను అరెస్టు చేసిన పోలీసులు వారు ఉపయోగించిన ఫోన్స్‌తో పాటు రూ.4 వేల



నగదు స్వాదీనం చేసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ వారిలో ఉన్న సరీన్ కుమార్ పై గతంలో రెండు సార్లు ఎన్డిపిఎస్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సిఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేశారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.1కోటి 22 లక్షల వరకు ఉంటుంది.

# శ్రీ దుర్గా భవాని మాత ఆలయంలో సహపంక్తి భోజనాలు

**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు ఏరియా జెకె 5 ఓసిలోని శ్రీ దుర్గా భవాని మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా మహాచండీ యాగ మహోత్సవాన్ని, సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు ఏరియా జిఎం వి కృష్ణయ్య పాల్గొని ప్రారంభించారు. విశిష్ట అతిధి ఇల్లందు నియోజకవర్గ ఎంఎల్ఏ కోరం కనకయ్య హాజరయ్యారు. శ్రీ దుర్గా భవాని మాత ఆలయంలో మహా చండీయాగ కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి జియం వి కృష్ణయ్య, మేనేజర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ



సమేతంగా పాల్గొన్నారు. తదుపరి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఏరియా అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏజిఎం ఐఈడి గిరధర్‌రావు, డీజిఎం పర్సనల్ అజీర తుకారం, రామూర్తి, శివ వీర కుమార్, సతీష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సియంఓఎ అధ్యశులు, ఎజి శివ ప్రసాద్, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, పాల్గొన్నారు.

# ముత్యాలసాగర్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయితీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల సాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయల పాలయ్యారు. కాగా శనివారం ఈ విషయం తెలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి వారి ఇంటికి వెళ్లి ముత్యాల సాగర్‌ను పరామర్శించారు. ఈసందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో ఏఎంసి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బానోత్ శ్రీను, మాజీ సర్పంచ్ కొయ్యల పుల్లారావు, దాసరి సాయి, రంజిత్ ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/అశ్వాపురం :** దోసపాటి కళ్యాణ్ కల్కి వివాహాన్ని పురస్కరించుకొని శనివారం అశ్వాపురం గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు ప్రముఖ వ్యాపారవేత్త ఎస్‌కేటి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందించడం సంతోషంగా ఉందన్నారు. నిత్యం వారి శ్రమతో గ్రామ పంచాయితీ ప్రజలు ఆరోగ్యంగా ఉంటుందన్నారని తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం అందించాలి

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు పోషకాహారం అందించాలని ఇంచార్జ డిడి అశోక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆయరన తనిఖి చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన పాఠశాల పరిస్థిలు పరిశీలన చేసి విద్యార్థుతో ఆయన మాట్లాడారు. ప్రతి రోజు అందాల్సిన ఆహారం సక్రమంగా అదంతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా తెలుసుకున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు పౌష్ఠి ఆహా రం అందేల చూడాలని ఉపాధ్యాయులకు చూసించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులు రాత్రి సమయంలో బయటకు తిరగవద్దని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈనెల 16, 17 తేదిల్లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన నాగేంద్రబాబు, కొర్సా సాయిరాం లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం. నిర్సంహారావు, బట్ట హరికృష్ణ, గంగారాం, సునీత, కోటేశ్వరరావు విద్యార్థులు పాల్గోన్నారు.

# బిసి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** రాజ్యంగ విరుద్దంగా అమలు కాదని తెలసి బిసి ప్రజలను మభ్యపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెబుతామని బిఆర్‌యస్ బిసి సెల్ కన్వినర్ తంతర పల్లి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్దపు హామిలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ పేతురో స్థానిక ఎన్నిలంటు బిసి ప్రజలను మరో సారి మోసం చేస్తుందన్నారు. రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉండగా ఎన్నికలకు వెల్లడం రాజ్యాంగ విరుద్దమని తెలియని స్థితిలో ఉన్నారా అన్నారని దీన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 42శాతం రిజర్వేషన్ అమలు పరిచే వరకు బిఆర్ యస్ ఆద్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యండి జానీ పాషా, బొల్లి వెంకట్రావు, లంకా శివ , కుమ్మరికుంట సూర్యా బూస రమేష్ , భూక్యా చందు గంపా నాగేశ్వరరావు, గోసంగి కిరన్ , అప్పన సుధాకర్ , బోడ సుధాకర్ తదితరులు పాల్గోన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి

**-అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి**
**-పైపులైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని 42వ డివిజన్‌లో రూ. 91.35 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, పైపు లైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పది కాలాల పాటు మన్నేలా చేపట్టాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, కార్పొరేటర్ పాకాలపాటి విజయ నిర్మల, నాయకులు శేషగిరి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**
**కుటుంబ సభ్యులతో ఆలయంలో ఎమ్మెల్యే పూజలు**





**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల పరిధిలోని నాచారం గ్రామంలో స్వయంభుగా వెలసిన అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఈవో శేషయ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత వీరభద్ర స్వామిని దర్శించుకుని కొండపై వెలసిన అద్భుత వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు స్వయంభు వెలసిన వెంకటేశ్వర స్వామివారు గత 25 సంవత్సరాల క్రితం ఎలా వెలిశారు అనేది ఎమ్మెల్యే దంపతులకు వివరించారు. అనంతరం కమ్మవారి సేవా సత్రం వద్ద ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు,ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్, వైస్ చైర్మన్ మల్కం గంగులు, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఏంద్రాతి శ్రీను, పూర్ణకంటి మైసరావు, దళపతి భువనేశ్వర్ రాజు, భూక్య హరిలాల్, మాలోత్ నరసింహారావు, గుర్రం రవి, తాళ్లూరి నవీన్, నల్లమల శివకుమార్, గిదిగిరి సత్యనారాయణ, బొబ్బిలి, పంతగాని నరేష్, సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలి

**-బిఈఎఫ్ఐ సర్వసభ్య సమావేశం**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఉమ్మినేని కోటయ్య తెలిపారు. శనివారం ఖమ్మం డిసిసిబి ప్రధాన కార్యాలయంలో డిసిసిబి ఉద్యోగుల అసోసియేషన్ (బిఈఎఫ్ఐ) సర్వసభ్య సమావేశం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఉమ్మినేని కోటయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సుందర్‌రావు, మాజీ అధ్యక్షులు వై. మంగపతి రావు, టి. సుబ్రహ్మణ్యం, బిఈఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులు ఎంపి చౌదరి, నాదం, మహిళా ఉద్యోగులు శ్రీవాణి, కవిత, నల్లగొండ జిల్లా నాయకులు రవి, ఖమ్మం జిల్లా నాయకులు రవి, అశోక్, రాంబాబు, పర్వతాలు, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# 'ఐలు' సెమినార్ మాజీ జడ్జీ ప్రసంగం

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల సెమినార్ విజయవంతమైంది. శనివారం ఐలు ఖమ్మం జిల్లా, నగర కమిటీ ఆధ్వర్యంలో జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హైకోర్టు మాజీ జడ్జి డా॥ బి. శివశంకర్‌రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలు అంశాలపై ఈ సెమినార్‌లో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎ. నర్సింహారెడ్డి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి వెంపటి అపర్ణ, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కె. సత్యనారాయణ, ఐలు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎన్.నవీన్ చైతన్య, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలు నగర అధ్యక్షులు పబ్బతి రాంబ్రహ్మం, కార్యదర్శి పి. కిషోర్‌బాబు, ఐలు సెంట్రల్ కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, మందడపు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి. శ్రీలక్ష్మి, కె . రామలక్ష్మి, మీసాల వెంకటేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి ధూపదీప నైవేద్యం

**ప్రజాపక్షం/చింతకాని :** నేరడ ఆంజనేయస్వామి దేవాలయానికి ధూపధీప నైవేధ్యం పథకం క్రింద నెలనెలా రూ.10వేల రూపాయలను ప్రభుత్వం మంజూరూ చేసింది. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు దేవాదాయ శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నేరడ ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఇంగువ గిరిప్రసాద్ శర్మ, గ్రామ మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువతి అదృశ్యం కేసు నమోదు

**ప్రజాపక్షం/చింతకాని :** మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 22 ఏళ్ల ఓ యువతి అదృశ్యమైన సంఘటనపై శనివారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆమె శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదని ఆమె తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వీరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/చింతకాని :** ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు జగన్నాధపురం సమీపంలో శనివారం పట్టుకున్నారు.ముదిగొండ మండలం గంధసిరి నుంచి ఆట్రాక్టర్ వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరేందర్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి రెండువేల సిరంజీలు అందజేత



**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు వేల సిరంజీలను శనివారం అందజేశారు. మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20 బాక్సులు 2 ఎంఎల్ చిరంజీలు సుమారు 5000 రూపాయల ఖరీదైన సిరంజీలను వైద్యాధికారి రాములకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాధికారి భూక్య రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సిరంజీలు కొరత ఉన్నదని అడగగానే 2000 సిరంజీలు అందజేసిన మెడికల్ అసోసియేషన్కు ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో కూడా వైద్యశాలకు రహదారి సమస్య ఉంటే మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు తన సొంత ఖర్చులతో రోడ్డు రిపేరు చేయించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ వేదమణి, ఫార్మసిస్ట్ నీరజ, ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల రమణ, మధు, మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరరావు, పాపారావు, కోపేల రామారావు, షేక్ హుస్సేనుద్దీన్, షేక్ పెంట్టు సాహెబ్, శివ, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంలో వార్డు అధికారులు..!

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఉన్న అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా వార్డుల పరిధిలో ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు. 20 వార్డులలో 26,000 జనాభా ఉండగా 20 వార్డులలో గ్రామాలు తూర్పు లోకవరం, పడమర లోకవరం, పుల్లయ్య బంజర, కిష్టయ్య బంజర, కప్పల బంధం, ఖాన్ ఖాన్ పేట, బోడి మల్లె, కల్లూరు, హనుమ తండా, లక్ష్మి తండా గ్రామాలు ఉండగా ఆయా గ్రామాల పరిధిలో పరిపాలన విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉండగా వారు మునిసిపాలిటీ కార్యాలయానికి పరిమితమై విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉండటంతో ఆయా గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాలు చెత్త ట్రాక్టర్లు నిర్వహణ వర్షాకాలంలో మురుగు నీటిని తొలగించుట పూడికతీత, గృహాల మధ్య పిచ్చి మొక్కలు తీసివేయుట బ్లీచింగ్ ,పాగింగ్, త్రాగునీరు, పైప్ లైన్ లీకేజ్, కలుషితనీరు తదితర విధులు పట్ల ప్రత్యేక పర్యవేక్షణ లేకుండా మున్సిపాలిటీ కార్యాలయంలోనే నాలుగు గదులమధ్య ఉంటూ కిందిస్థాయి సిబ్బందితో సమాచారం తెలుసుకొని ఉంటున్నారు. వార్డు కార్యాలయాల్లో ఉండి ప్రజలకు సేవలు అందించాల్సిన వార్డు అధికారులు విధులు బాధ్యతలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ఉంటున్నారని ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. వార్డు అధికారులకు కిందిస్థాయి సిబ్బంది ఉన్న శానిటేషన్, బిల్ కలెక్టర్లు, పంపు ఆపరేటర్లు, జవాన్లతో సమాచారం తీసుకొని ఉంటున్నారు తప్ప ప్రజలకు అందుబాటులో లేకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకుండా ప్రజలకు దూరంగా ఉంటూ విధులకు డుమ్మా కొడుతూ కార్యాలయానికి పరిమితంగా ఉంటున్నట్లు ఆయా వార్డుల పరిధిలో ఉన్న ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయమై సమస్య లను పరిష్కరించాలని ఆయా గ్రామాల వార్డుల పరిధిలో ఉన్న ప్రజలు మున్సిపాలిటీ కమిషనర్‌ను కోరుతున్నారు.